# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 27 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం ● 15, ఆగస్టు 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా గోవింద్ మోహన్



న్యూఢిల్లీ,ఆగస్ట్14(నమస్తే ఉదయం): కేంద్ర హోంశాఖ తదుపరి కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి గోవింద్ మోహన్ నియమితులయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని క్యాబినెట్ అపాయింట్స్‌మెంట్ కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గోవింద్ మోహన్ 1989 సిక్కిం క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా ఉన్న అజయ్ భల్లా పదవీ కాలం ఆగస్టు 22తో ముగియనుండటంతో కొత్త కార్యదర్శిగా గోవింద్ మోహన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గోవింద్ మోహన్.. వారణాసి ఐఐటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. గతంలో రెండుసార్లు కేంద్ర హోంశాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఉంది.



## పోరాట యోధుల కలలు సాకారం చేసుకోవాలి

**ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి**

**పీడకలను మిగిల్చిన దేశ విభజన**

**స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి**

న్యూఢిల్లీ,ఆగస్ట్14 (నమస్తే ఉదయం): దేశం కోసం త్యాగాలు చేసిన వారికి సెల్యూట్ చేస్తున్నానని భారత రాష్ట్రపది ద్రౌపది ముర్ము అన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసు న్నారు. పోరాటంలో పాల్గొన్న వారి కలలు సాకారం కావాలన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్,

మిగతా.. 2లో

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్


**కెప్టెన్ వీర మరణం... నలుగురు ఉగ్రవాదుల హతం**



శ్రీనగర్,ఆగస్ట్14(నమస్తే ఉదయం): స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందు.. జమ్మూ కాశ్మీర్‌లోని దోడా జిల్లాలోని అస్సార్ ప్రాంతంలో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సమయంలో భారత సైన్యానికి చెందిన 48 నేషనల్ రైఫిల్స్‌కు చెందిన ఒక కెప్టెన్ వీరమరణం పొందాడు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక పౌరుడు కూడా గాయపడ్డాడు. మరో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారని సమాచారం. శివగఢ్-అస్సార్ బెల్ట్‌లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆ ప్రాంతంలో రక్తపు మరకలు ఉండడంతో కాల్పుల్లో ఓ ఉగ్రవాది గాయపడి ఉండొచ్చని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి భద్రతా బలగాలు

మిగతా.. 2లో

# పంద్రాగస్ట్ వేడుకలకు ఎర్రకోట సిద్ధం



- జాతీయ జెండా ఆవిష్కరించనున్న ప్రధాని మోడీ
- 6వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం
- ఢిల్లీ విమానాశ్రయంలో తనిఖీలు ముమ్మరం

న్యూఢిల్లీ,ఆగస్ట్14(నమస్తే ఉదయం): 78వ స్వాతంత్య్ర వేడుకల నిర్వహణకు దిల్లీలోని ఎర్రకోట ముస్తాబయ్యింది. ఈ వేడుకలకు దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం అందింది. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన వారిలో కొందరిని కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత బృందాలకు కూడా ఆహ్వానం పంపింది.

ఎర్రకోట వేదికగా గురువారం జరగనున్న 78వ స్వాతంత్ర్య వేడుకలకు దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా ప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సుమారు 45 మంది 'లఖ్‌పతీ దీదీలు', 30 మంది 'డ్రోన్ దీదీల'ను కూడా ఆహ్వానించినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఇదిలావుంటే స్వాతంత్య్ర దినోత్సవం వేళ.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా దేశ రాజధాని దిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

మిగతా.. 2లో

## హైదరాబాద్‌లో హై అలర్ట్



హైదరాబాద్,ఆగస్ట్14(నమస్తే ఉదయం): పంద్రాగస్టు నేపథ్యంలో భాగ్యనగరంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి నిఘా పెట్టారు. ప్రధాన ప్రాంతాలతో పాటు సమస్యాత్మక ఏరియాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

మిగతా.. 2లో





## నేడు సీతారామకు ప్రారంభోత్సవం

**సీఎం చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరణ**

**వైరాలో భారీ రైతు సభ..చివరిదశ రుణమాఫీకి నిధుల విడుదల**

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్14(నమస్తే ఉదయం): జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దశాబ్దాల సాగు నీటి కల సాకారం చేసే సీతారామ ప్రాజెక్ట్‌ను ఆగస్టు 15న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు. ముల్కలపల్లి మండలం పూసుగూడెం వద్ద పైలాన్ ఆవిష్కరించనున్నారు. పంప్ హౌస్ మోటార్లు స్విచ్ ఆన్ చేసి డెలివరి సిస్టర్న్ వద్ద గోదారమ్మకు సీఎం రేవంత్ పూజలు చేయనున్నారు. స్వాతంత్ర్యదినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం

మిగతా.. 2లో

## ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని



- భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్14(నమస్తే ఉదయం): న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని నియమితులయ్యారు. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న రుచిరా కాంబోజ్ జూన్‌లో రిటైరయ్యారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ పదవిలో హరీశ్ పర్వతనేని నియామకం అనివార్యమైందని స్పష్టం చేసింది. మరికొద్ది రోజుల్లో ఆయన తన పదవి బాధ్యతలు చేపడతారని వివరించింది. ప్రస్తుతం హరీశ్ పర్వతనేని జర్మనీలో

మిగతా.. 2లో



## కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ

- తెలంగాణ నుంచి పోటీకి కాంగ్రెస్ ఖరారు

న్యూఢిల్లీ,ఆగస్ట్14(నమస్తే ఉదయం): తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ ని కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. కె.కేశవరావు రాజీనామాతో తెలంగాణలో రాజ్యసభ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధమైంది. తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాలకు చెందిన ఈ ఖాళీలకు సంబంధించి సెప్టెంబరు 3న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్ తస(భాజపా), మీసా భారతి (ఆర్జేడీ), వివేక్ ఠాకుర్ (భాజపా), దీపేంద్రసింగ్ హుడా (కాంగ్రెస్), ఉదయన్ రాజే భోస్లే (భాజపా), కె.సి.వేణుగోపాల్ (కాంగ్రెస్), బిప్లబ్ కుమార్ దేబ్ (భాజపా) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారి రాజీనామాలతో రాజ్యసభలో ఖాళీలు ఏర్పడ్డాయి. అలాగే తెలంగాణలో భారాస తరపున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతో, ఒడిశాలో బీజేడీ ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేయడంతో ఆ స్థానాలకూ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

## ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియర్

**హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీం**

**నియామకాన్ని అడ్డుకోలేమన్న సుప్రీం కోర్టు**

న్యూఢిల్లీ,ఆగస్ట్14,(నమస్తే ఉదయం): తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియరైంది. ఇప్పటికే కోదండరాం, అమీర్ అలీఖాన్ లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని రాష్ట్ర కేబినెట్ గవర్నర్ కు సిఫార్స్ చేసింది. ఐతే కొత్త నియామకాలపై స్టే



విధించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బుధవారం సుప్రీం స్టే ఇచ్చింది. మరో వైపు కొత్త నియామకాలను చేపట్టకుండా ఆపాలన్న పిటిషనర్లు కోరికను సుప్రీం తిరస్కరించింది. గవర్నర్, ప్రభుత్వ హక్కులను హరించినట్లే అవుతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని వ్యాఖ్యానించింది. ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించిండంతో కొత్త వారికి లైన్ క్లియర్ అయ్యింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు స్టే అమల్లో ఉంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. తమ నియామకాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్

మిగతా.. 2లో




## మా పోటీ ప్రపంచంతో.. ఏపీ, కర్ణాటకతో కాదు..

**10 ఏళ్లలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనేది మా సంకల్పం**

**ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం**

- రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థ కాగ్నిజెంట్
- ఫ్యూచర్ స్టేట్ తెలంగాణ
- కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,(నమస్తే ఉదయం): అమెరికా, దక్షిణ కొరియా పది రోజుల పర్యటన తర్వాత ఈరోజే తిరిగి వచ్చాము. అమెరికా, కొరియాలో మేం కలిసిన ప్రతి ఒక్క వ్యాపారవేత్త, కార్పోరేట్ లీడర్స్ తెలంగాణ, హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలంగా ఉన్నారని చెప్పడానికి సంతోషిస్తున్నా.



ఈ పర్యటన ద్వారా రూ.31,500 కోట్ల పెట్టుబడులు, 30,750కి పైగా ఉద్యోగాలు

మిగతా.. 2లో

## విజయవంతమైన సీఎం విదేశీ పర్యటన

- రూ. 36 వేల కోట్ల రికార్డు
- అమెరికాలో రూ.31,502 కోట్లు
- దక్షిణ కొరియాలో రూ.4,500 కోట్లు
- 25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు
- ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా ప్రణాళికలు

హైదరాబాద్, (నమస్తే ఉదయం): ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటన విజయవంతమైంది. పెట్టుబడుల లక్ష్య సాధనలో సరికొత్త రికార్డు నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణకు భారీగా పెట్టుబడులు వెల్లువెత్తాయి. అమెరికా పర్యటనలో రూ.31502 కోట్ల పెట్టుబడులు రాగా.. చివరి రెండు రోజుల దక్షిణ కొరియా పర్యటనలోనూ అదే స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరి యాకు చెందినప్రపంచస్థాయి కంపెనీలు ముందుకు వచ్చాయి. రూ.4500 కోట్ల పెట్టుబడులకు అక్కడి కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం

మిగతా.. 2లో



# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఒక ఎం4 కార్బైన్, మూడు బ్యాగులను స్వాధీనం చేసుకున్నాయని వర్గాలు తెలిపాయి. ఉధంపూర్ జిల్లాలోని పట్నీతోప్ ప్రాంతానికి సమీపంలోని అకర్ అడవుల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు భావిస్తున్నామని, ఈ ప్రాంతాల్లో భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారని ఆయన చెప్పారు. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది.. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ఉన్న ఒక ఉన్నత స్థాయి సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహిస్తున్నారు. దోడా జిల్లాలోని అస్సార్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభం కావడం గమనార్హం. భారత సైన్యం ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ అస్సార్ అని పేరు పెట్టింది. మంగళవారం తెల్లవారుజామున, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో వరుసగా నాలుగో రోజు కూడా ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగాయి. మంగళవారం తెల్లవారుజామున అహ్లాన్ గగర్మండు అటవీప్రాంతంలో కొన్ని అనుమానాస్పద కార్యకలాపాలను సెర్చ్ పార్టీలు గమనించి, వారి ఆచూకీ కోసం కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదులను ఏరివేసేందుకు అదనపు భద్రతా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. కాశ్మీర్ జోన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వీకే బిర్ది విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో యాంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. ఆగస్ట్ 10న అనంత్‌నాగ్‌లో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందగా, కోకెర్‌నాగ్ బెల్ట్‌లోని అహ్లాన్ గగర్‌మండు అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి భారీ సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించబడింది.

### ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా

# హరీశ్ పర్వతనేని

(మొదటిపేజీ తరువాయి)

భారత రాయబారీగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపింది. 1990, ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారి హరీశ్ పర్వతనేని. 2021, నవంబర్ 6న జర్మనీలో భారత రాయబారీగా ఆయన నియమితులయ్యారు. అంతకుముందు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ఆర్థిక సంబంధాల విభాగంలో అదనపు కార్యదర్శిగా విధులు నిర్వహించారు. గత మూడు దశాబ్దాల పాటు పలు ద్వైపాక్షిక ఆర్థిక వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించారు. అలాగే జీ 20, జీ 7, బ్రిక్స్, ఐబీఎస్ఏలో సైతం ఆయన ముఖ్య భూమిక పోషించారు. తూర్పు ఆసియాతోపాటు విదేశీ ప్రచార విభాగాల్లో కూడా పని చేశారు. బారత ఉప రాష్ట్రపతికి ఓఎస్‌డీగా, సంయుక్త కార్యదర్శిగా కూడా వ్యవహరించారు. వివిధ దేశాల్లోని భారత రాయబార కార్యాలయంలో సైతం ఆయన వివిధ హోదాల్లో పని చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంగా హరీశ్ పర్వతనేని గోల్డ్ మెడల్ అందుకున్నారు. అనంతరం కోల్‌కతాలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు.
పర్వతనేని నందితను హరీశ్ వివాహం చేసుకున్నారు. యునైటెడ్ నేషన్స్‌లో భారత శాశ్వత ప్రతినిధిగా పని చేసిన రుచిర కాంబోజ్.. ఈ ఏడాది జూన్ 1వ తేదీన రిటైరయ్యారు. ఆ పదవిని చేపట్టిన తొలి భారతీయురాలిగా ఆమె ఖ్యాతిని ఆర్జించారు. 1987లో సివిల్స్‌లో టాపర్‌గా రుచిర కాంబోజ్ నిలిచారు. ఉద్యోగ పదవి విరమణ వేళ.. ఎక్స్ వేదికగా స్పందించిన సంగతి తెలిసిందే.

# ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లీయర్

(మొదటి పేజీ తరువాయి)

కోటాలో ఎంపిక చేయడాన్ని సవాలు చేస్తూ భారాస నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధించాలని పిటిషనర్లు కోరగా.. ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరించినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని పేర్కొంది. అనంతరం పిటిషన్‌పై విచారణను ధర్మాసనం నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. ప్రతివాదులుగా ఉన్న గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరలే ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# మా పోటీ ప్రపంచంతో..

## ఏపీ, కర్ణాటకతో కాదు..

(మొదటి పేజీ తరువాయి)

లభించనున్నాయన్న సంగతి ఇప్పటికే మీకు తెలుసు. త్వరలోనే మరిన్ని ఒప్పందాలు కుదుర్చుకోనున్నాం. పెట్టుబడులకు సంబంధించి సమావేశాల నిర్వహణ కోసం ఇన్వెస్టర్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాం. ఫ్యూచర్ స్టేట్ తెలంగాణ. రాష్ట్రానికి మూడు రింగ్స్ ఉన్నాయి. మొదటిది కోర్ అర్బన్ ఏరియా హైదరాబాద్. రెండోది సెమీ-అర్బన్ ఏరియా. ఇక్కడ మేము తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. మూడవది రీజనల్ రింగ్ రోడ్ బయట ఉన్న రూరల్ తెలంగాణ.

అన్ని రకాల ఆధునిక సౌకర్యాలతో ఆసియాలోనే అత్యుత్తమ గ్రామాలను ఇక్కడ అభివృద్ధి చేస్తాం. వచ్చే 10 ఏళ్లలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనేది మా సంకల్పం. కాగ్నిజెంట్ విస్తరణకు పూర్తి మద్దతు ఉంటుందని నేను హామీ ఇచ్చాను. హైదరాబాద్‌లో కాగ్నిజెంట్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంది. హైదరాబాద్ నగరానికి నాలుగు వందల ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. రాజీవ్ గాంధీ కృషితో హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి పునాది పడింది. ఆ తరువాత చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఐటీ అభివృద్ధిని కొనసాగించారు. సైబరాబాద్ సిటీని అభివృద్ధి చేశారు. హైదరాబాద్‌లాగే కాగ్నిజెంట్ కూడా అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థగా కాగ్నిజెంట్ గుర్తింపు పొందింది.

రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉన్నా.. హైదరాబాద్ ను అభివృద్ధి చేయడంలో ఎలాంటి భేషజాలు లేవు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ లాగే ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. మా చిత్తశుద్ధి ఏమిటో ఫ్యూచర్ సిటీ అభివృద్దే నిరూపిస్తుంది. మా పోటీ ఏపీ, కర్ణాటకతో కాదు. మా పోటీ ప్రపంచంతో. పక్క రాష్ట్రాలలో ఎక్కడా హైదరాబాద్ లాంటి నగరం లేదు. పక్క రాష్ట్రాలతో మాకు పోటీ లేదు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతం. పారిశ్రామిక వేత్తలకు ఈ వేదికగా పిలుపునిస్తున్నా. రండి పెట్టుబడులు పెట్టండి. మీకు కావలసిన సౌకర్యాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది.

# హైదరాబాద్‌లో హై అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

గ్రేటర్ పరిధిలోని మూడు పోలీసు కమిషనరేట్ పరిధిలలో ఆయా కమిషనర్ల ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాలలో పోలీసులు ముందస్తుగా తనిఖీలు ముమ్మరం చేశారు. గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించనున్న నేపథ్యంలో గోల్కొండ ప్రాంతంతో పాటు అటువైపుగా వెళ్లే దారుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అడుగడుగునా సోదాలు నిర్వహిస్తున్నారు.

నగరంలోని అన్ని ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటుచేశారు. బంగ్లాదేశ్ అల్లర్ల నేపథ్యంలో ఇంటెలిజెన్స్ హెచ్చరికల మేరకు గతంలో ఎన్నడూలేనివిధంగా పోలీసులను మోహరించి. ప్రతి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేశారు. పోలీసు బలగాలతో పాటు సుమారు రెండువేల మంది ప్రత్యేక దళాలతో నగరాన్ని జల్లెడ పడుతున్నారు. నగరంలోని ప్రతి ప్రాంతంలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలలో నిక్షిప్తమైన చిత్రాలతో పోలీసులను అప్రమత్తం చేస్తున్నారు. ఎవరైన అనుమానాస్పదంగా సంచరించినా అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తున్నారు.

# పోరాట యోధుల కలలు సాకారం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్‌ను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె దేశ ప్రజలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశం స్వాతంత్యం÷-ర కోసం ప్రతి ఒక్క వర్గం పోరాటం చేసిందన్నారు. ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం గర్వకారణమని చెప్పారు. ఎందరెందరో సమరయోధుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్ర్య సిద్ధించిందని, భగత్ సింగ్, చంద్రశేఖర్, ఆజాద్, సుఖదేవ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నిరుపమానమని రాష్ట్రపతి ఈ సందర్భంగా కొనియాడారు. ఆగస్టు 14వ తేదీన దేశ విభజన నాటి పీడకలను స్మరించుకునే రోజు ఇదని, విభజన సమయంలో వేలాది మంది బలవంతంగా దేశం విడిచివెళ్లారని, అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాటి ట్రాజెడీని స్ఫురణకు తెచ్చుకుని, సమష్టిగా బాధిత కుటుంబాలకు బాసటగా నిలవాలని అన్నారు. రాజ్యాంగ విలువలతో భారత్ ముందుకు వెళుతోందని చెప్పారు. ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికలు మానవ జాతి చూసిన అతిపెద్ద ఎన్నికల కసరత్తు అని పేర్కొన్నారు. విజయవంతంగా ఎన్నికలను నిర్వహించడం ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య శక్తులను బలోపేతం చేస్తుందన్నారు. ఎన్నికలు శక్తివంతమైన ప్రజాస్వామ్యాన్ని ప్రస్ఫుటం చేశాయని.. ఎన్నికలు సజావుగా నిర్వహించిన ఈసీకి అభినందనలు తెలిపారు. ఎండ వేడిని తట్టుకొని ఓటర్లకు సహకారం అందించిన అధికారులు, భద్రతా సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో త్రివర్ణాన్ని ఆవిష్కరించడం ఉత్కంఠభరితమైన అనుభూతిని కలిగిస్తోందన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి దేశం సిద్ధమవుతున్నందుకు నేను సంతోషిస్తున్నానన్నారు. త్రివర్ణ రంగులజెండా ఎగురవేయడం ఎల్లప్పుడూ మన హృదయాలను పులకింపజేస్తుందన్నారు. దేశవ్యాప్త ఉద్యమంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో అన్ని వర్గాలు పాల్గొన్నాయన్నారు. గిరిజనుల్లో తిల్కా మాంఝీ, బిర్సా ముండా, లక్ష్మణ్ నాయక్ తదితరుల త్యాగాలకు ఇప్పుడు ప్రశంసలు దక్కుతున్నాయన్నారు. బిర్సా ముండా జన్మదినాన్ని దేశం జనజాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. వచ్చే ఏడాది ఆయన 150వ జయంతి వేడుకలు జాతీయ పునరుజ్జీవనానికి ఆయన చేసిన కృషిని మరింత గౌరవించే అవకాశంగా ఉంటుందని పేర్కొన్నారు. దేశం విభజన భయాందోళనలను గుర్తుచేసుకునే రోజు ఆగస్టు 14న విభజన్ విభీషిక స్మృతి దివస్‌ను పాటిస్తున్నదని.. దేశ విభజనతో లక్షలాది మంది వలసల వెళ్లారని, లక్షలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. కేంద్రం సామాజిక న్యాయానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తుందని.. ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని పేర్కొన్నారు.
దేశ గౌరవం, ఐక్యతను చాటే ఈ వేడుక మనకందరికీ గర్వకారణమని అన్నారు. ఆర్థిక, క్రీడా, మౌలిక వసతుల కల్పన తదితర రంగాల్లో దేశం సాధించిన విజయాలను తన ప్రసంగంలో రాష్ట్రపతి ప్రశంసించారు.
స్వాతంత్ర్య సమరయోధులకు నివాళిగా కొత్త క్రిమినల్ చట్టాలను ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని రాష్ట్రపతి అన్నారు. ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, గత కొన్నేళ్లుగా మౌలిక సదుపాయాల రంగంలో ఎంతో పురోగతి సాధించామని, రోడ్లు, హైవేలు, రైల్వేలు, నౌకాశ్రయాలతో సహా వివిధ రంగాల్లో మౌలిక వసతుల కల్పన కొత్తపుంతలు తొక్కిందని అన్నారు. 2020లో ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం ఫలితాలను ఇవ్వడం మొదలుపెట్టిందన్నారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారతదేశం దూసుకువెళ్తోందన్నారు. రైతులు, కార్మికులు, దూరదృష్టి కలిగిన పాలసీ మేకర్లు, పారిశ్రామిక వేత్తలు, విజనరీ నాయకత్వ కఠోర శ్రమవల్లే ఇది సాకారమవుతోందని ప్రశంసించారు. పారిస్ ఒలింపిక్స్‌లో విజయాలు సాధించిన భారతీయ అథ్లెట్లు, టీ-20 వరల్డ్ కంప్ సాధించిన టీమ్ ఇండియాకు రాష్ట్రపతి తన ప్రసంగంలో అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి ఇన్‌టర్న్‌షిప్ స్కీమ్‌ను రాష్ట్రపతి ప్రశంసించారు. దేశవ్యాప్తంగా కోటి మందికి పైగా యువతకు వర్క్ ఎక్స్‌పీరియన్స్, స్కిల్ డవలప్‌మెంట్‌కు ఈ స్కీమ్ ఉద్దేశించిందని చెప్పారు. మహిళలు సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, నారీశక్తిని విస్తరించేందుకు నిర్విరామ కృషి చేస్తోందని అన్నారు.

# నేడు సీతారామకు ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు చేరుకోనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను ప్రారంభించిన అనంతరం అక్కడే భోజనాలు చేసుకుని వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నారు. అక్కడే తుదివిడత రుణమాఫీని కూడా ప్రారంభించే అవకాశం ఉంది.

సీఎం రేవంత్ పర్యటన ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ తన రాజకీయ జీవిత సంకల్పమన్నారు. వైరా రైతు రుణమాఫీ సభ చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు.

రెండు రోజుల క్రితం సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈనెల 11న పుసుగూడెం, కమలాపురం పంపుహౌస్?ల వద్ద మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2 ట్రయల్ రన్‌ను మంత్రులు ప్రారంభించారు. అలాగే ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులు రుణ విముక్తి కానున్నారు. సీతారమ ప్రాజెక్ట్ ప్రారంభం అనంతరం వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణాలను మాఫీ చేయనున్నారు. మూడో విడతగా లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రుణమాఫీ నిధులను వైరాలో సీఎం విడుదల చేసేన్నారు. దాదాపు 14.45 లక్షల మందికి రుణమాఫీ అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రుణమాఫీకి అర్హులైన ఖాతాలను మొత్తంగా 32.50 లక్షలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. జులై 18న తొలి విడుతగా 11,4,412 మంది రైతులకు రూ.6034.97 కోట్ల నిధులను విడుదల చేసింది.

తొలివిడతలో లక్ష వరకు రుణాలను ఏకకాలంలో మాఫీ అయ్యాయి. అలాగే జూలై 30 అసెంబ్లీ ప్రాంగణంలో రెండో విడత రుణమాఫీ నిధులను సర్కార్ విడుదల చేసింది. రెండో విడతలో లక్ష నుంచి లక్షన్నర వరకు ఉన్న రుణాలను మాఫీ చేసింది. 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ అయ్యాయి.

అలాగే మూడో విడతలో లక్షన్నర నుంచి రెండున్నర లక్షల వరకు రుణాలను సర్కార్ మాఫీ చేయనుంది. ఈక్రమంలో సిఎం రేవంత్ పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేశారు.

# విజయవంతమైన సీఎం విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్నాయి. దీంతో అమెరికా, దక్షిణ కొరియా పర్యటనతో మొత్తం రూ.36 వేల కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. మొత్తం 25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఆయా రంగాల్లో కొత్త సంస్థలు, కొత్త పరిశ్రమలతో వేలాది కొత్త ఉద్యోగ అవకాశాలు అందు బాటులోకి రానున్నాయి.

ముఖ్యమంత్రి జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకన మిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఆ సందర్భంగా చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులకు లైన్ కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. తాజాగా అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో మరో రూ.36 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. దీంతో ఎనిమిది నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ.76,232 కోట్ల మేర పెట్టుబడుల లక్ష్యాన్ని చేరుకోవటం సరికొత్త రికార్డు నమోదు చేసింది. దేశంలోనే పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

దక్షిణ కొరియాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్య మంత్రి బృందం ప్రధానంగా అటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఇంధన స్టోరేజీ, టెక్స్ టైల్ రంగాలపై దృష్టి సారించింది. వీటిలో ప్రపంచంలో దక్షిణ కొరియాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా పలు కంపెనీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు, సంప్రదింపులు జరిపారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించి, రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకోచ్చే కంపెనీలకు ప్రభుత్వం తగినంత సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. దీంతో అమెరికన్ కంపెనీల తరహాలోనే కొరియన్ కంపెనీల నుంచి భారీ స్పందన లభించింది.

హ్యుందాయ్ మోటార్స్ తెలంగాణలో మెగా ఆటోమోటివ్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. తమ కంపెనీ రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ను హైదరాబాద్లో ఏర్పాటు చేసి గ్లోబల్ హబ్‌గా ఎంచుకుంటామని ప్రకటించింది. కంపెనీ కొత్త టెస్టింగ్ వాహనాలను తయారు చేసే సదుపాయం తెలంగాణలో అందుబాటులో ఉంటుందని అన్నారు.

వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో వస్త్ర తయారీ పరిశ్రమలు నెలకొల్పుతున్న యంగ్‌వన్ కంపెనీ హైదరా బాద్‌లో ఫ్యాషన్ సిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అందుకు అవసరమయ్యే 10 ఎకరాల స్థలాన్ని ఎయిర్పోర్ట్ కు సమీపంలో కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున సమ్మతించే లేఖను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి యంగ్‌వన్ చైర్మన్‌కు అందించారు. కాస్మెటిక్ ఇండస్ట్రీలో దక్షిణ కొరియా ప్రత్యేక స్థానముంది. ఆ రంగంలో పేరొందిన కంపెనీల పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాస్మెటిక్స్ తయారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు పరస్పర సహకారం కోరారు. తెలంగాణలో వీటి తయారీకి ఉన్న అవకాశాలు, సాధ్యాసాధ్యాలు అన్వేషించాలని కొరియన్ బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్ (కోబిటా)తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది.

ఇదే సందర్భంగా మరో మూడు కొరియన్ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ప్రణాళికలను ప్రకటించాయి. డాంగ్‌బాంగ్ ఫార్మా కంపెనీ రూ. 200 కోట్ల పెట్టుబడితో ఏపీఐ తయారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. జేఐ టెక్ కంపెనీ ఎల్‌ఈడీ మెటీరియల్ తయారీ ప్లాంట్ తో పాటు రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ కేంద్రం ఏర్పాటుకు ముందు కొచ్చింది. రూ. 100 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. చావి కంపెనీ హైదరాబాద్‌లో ఈవీ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాని తయారు చేయనున్నట్టు ప్రకటించింది.

ఎల్ ఎస్ గ్రూప్, పోస్కో, ఎల్జీ, శామ్సంగ్ సీ అండ్ టీ, శామ్సంగ్ హెల్త్ కేర్, క్రాఫ్టన్, యూయూ ఫార్మా, జీఎస్ కాల్టెక్స్ కంపెనీల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణలో తమ పెట్టుబడులకు అనువైన గమ్య స్థానంగా ఎంచుకోవాలని ఆహ్వానించారు.

పర్యటనలో భాగంగా కొరియాలోని చెంగియాచియోన్ స్ట్రీమ్ రీడెవలప్‌మెంట్, హాన్ రివర్‌ఫ్రంట్ బ్యూటిఫికేషన్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి బృందం సందర్శించింది. అక్కడ అనుసరించిన కొన్ని అద్భుతమైన నమూనాలను ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ ప్రాజెక్టుకు వాటిని పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆ ప్రాజెక్టుల అభివృద్ధికి అనుసరించిన విధానాలు, వాటిని నిర్వహిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీని ముఖ్యమంత్రి సందర్శించారు.

ఇటీవలి ఒలింపిక్స్ విజేతలెందరినో ఈ యూనివర్సిటీ తీర్చిదిద్దింది. మన రాష్ట్రంలోనూ అదే తరహాలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారు.

# కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు

### కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం కొరవడింది

### నిధులు విడుదల లేక నీరసించిన గ్రామాలు

### మాజీమంత్రి కెటిఆర్ ఘాటు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్14(నమస్తే ఉదయం): కాంగ్రెస్ పాలనలో.. పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు తెలంగాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది.. మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.. ప్రజా పాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయి. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకు పోయిన తాజా మాజీ సర్పంచ్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో.. ప్లలెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారింది.



దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయి. పంచాయతీలకు నిధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా.. మీ ప్రజాపాలన అంటే.. ?? అని కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయితీలకు ఠంచన్‌గా రూ.275 కోట్లు విడుదల చేశాం. నేడు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1800 మాజీ సర్పంచ్‌లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు. 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను గ్రామపంచాయతీలకు ఇంకెప్పుడు ఇస్తారు..? ఉపాధి హామీ పథకం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన రూ.2100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారు.. 12,769 పంచాయితీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4305 కోట్లని అంచనా. వాటి పరిస్థితి ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. దేశానికే పట్టుగొమ్మలుగా భావించే పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యం.. కాంగ్రెస్ పాలనలో.. ప్లలెల్లో పాలన పూర్తిగా పడకేస్తే.. ఇక పట్టణాలు పెను సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రేటర్ తోపాటు.. రాష్ట్రంలోని 12 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి. రాష్ట్ర బ్జడెట్ లో జీహెచ్ఎంసీకి అరకొర నిధులు కేటాయించడంతో.. మహానగరంలో అభివృద్ధి పనులు పూర్తిగా మూలనపడిన మాట వాస్తవం కాదా.. కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాపాలనలో.. పల్లె ప్రగతికి పాతరేసి.. పట్టణ ప్రగతిని అడ్రస్ లేకుండా చేసిన మాట నిజం కాదా.. అని కేటీఆర్ అడిగారు. ÷ున్సిపాలిటీల్లో పెండింగ్ పనులకు మోక్షం లేదు.. కొత్త పనులకు ప్రణాళిక లేదు. నిధులు లేక పూర్తిగా నీరసించిన మున్సిపాలిటీల్లో కనీసం అత్యవసర మరమ్మత్తులకు కూడా పైసలు లేకపోవడం దుర్మార్గం కాదా..? వర్షాకాలంలో అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రతినిత్యం అవస్థలు పడుతున్న ప్రజలకు ఏం సమాధానం చెబుతారు..? మున్సిపాలిటీల్లో రూ.1200 కోట్లకుపైగా ఉన్న పెండింగ్ బిల్లులను ఇంకెప్పుడు విడుదల చేస్తారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖకే ఈస్థాయిలో నిధుల కొరత ఉంటే.. ఇక ఇతర శాఖల దుస్థితి ఏమిటి..? అని కేటీఆర్ మండిపడ్డారు. ఆగష్టు 15 లోపు బకాయిలు చెల్లించకపోతే ఆందోళనకు సిద్ధమవుతున్న మున్సిపల్ కాంట్రాక్టర్ల కష్టాలను తీర్చే తీరిక ఈ ప్రభుత్వానికి ఉందా..? కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నుంచి పుర పాలక శాఖను ఇప్పటికైనా గ్టటెక్కించే ధైర్యం ఉందా..? మున్సిపాలిటీల్లో దెబ్బతిన్న రోడ్లు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీల మరమ్మత్తులను యుద్ధప్రాతిపదికన చేపట్టే ఆలోచన ఉందా..? బీఆర్ఎస్ హయాంలో పదేళ్ల పచ్చగా కళకళలాడిన ప్లలెలు, ప్రగతిపథంలో దూసుకుపోయిన పట్టణాలు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షోభంలో కొట్టుమిట్టాడటం మీ అసమర్థతకు, పాలనా వైఫల్యాలకు నిలువెత్తు నిదర్శనం.. మీ చేతకానితనాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందనే విషయాన్ని మరిచిపోకండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# పంద్రాగస్ట్ వేడుకలకు ఎర్రకోట సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. ఇందులో భాగంగా విమానాశ్రయాల్లో తనిఖీలు తీవ్రమయ్యాయి. దీంతో ఢిల్లీ ఎయిర్ పోర్టులో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అడ్వైజరీ జారీచేసింది. 'స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విమానాశ్రయంలో భద్రతతో పాటు సంబంధిత తనిఖీలు ఎక్కువగా ఉంటాయి. ఎలాంటి అవాంతరాలు లేకుండా అవసరమైన భద్రతా తనిఖీలు పూర్తి చేసేందుకు తగిన సమయం కేటాయించాలని ప్రయాణికులను కోరుతున్నాం' అని ఇండిగో పేర్కొంది. మరోవైపు ప్రయాణికులతో రద్దీగా ఉన్న ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫొటోలు, వీడియోలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఇక ఈ తనిఖీలతో ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. దీనిపై ముందుగా ఎలాంటి సమాచారం లేదని పోస్టులు పెడుతున్నారు. తాను కూడా ఈ రద్దీలో చిక్కుకుపోయినట్లు ఎడల్‌వీస్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా వెల్లడించారు. సిబ్బంది సహకారంతో సమయానికే విమానం ఎక్కినట్లు తెలిపారు. ప్రయాణికుల ఆందోళన వేళ.. ఢిల్లీ విమానాశ్రయం స్పందించింది. ఆగస్టు 15 వేళ అదనపు తనిఖీల వల్లే అధిక సమయం పడుతోందని తెలిపింది. ప్రయాణికుల బాధఅర్థమవుతోందని, అసౌకర్యానికి చింతిస్తున్నామని వెల్లడించింది.



## గిరిజన బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, ఫోక్స్ కేసు నమోదు చేయాలి

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఉమ్లా నాయక్

**శంషాబాద్, ఆగస్టు 14(నమస్తే ఉదయం):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం, ఎర్రకుంట తండాకు చెందిన గిరిజన మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంపల్లి నాయక్. జిల్లా అధ్యక్షుడు ఉమ్లా నాయక్ డిమాండ్ చేశారు. అభం శుభం తెలియని చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన దుండగుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు. శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డిలకు వినతిపత్రం అందచేశారు.

చట్ట విరుద్ధంగా మైనర్ బాలికలకు అబార్షన్ చేసిన డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అతని దవాఖానను సీజ్ చేయాలని, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు రాంబాలనాయక్. ఉమ్లా నాయక్ డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు .

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కామాంధుడు...

### మైనర్ బాలికకు గర్భస్రావం చేయించిన నిందితుడు కృష్ణారెడ్డి.

### శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూకల్ ఎర్రకుంట తండాలో ఘటన

**శంషాబాద్, ఆగస్టు 14( నమస్తే ఉదయం):** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రకుంట తండాలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. 14 సంవత్సరాల బాలికపై కన్నేసిన కామాంధుడు ఆమెపై పలుసార్లు లైంగిక దాడికి పాల్పడి గర్భవతిని చేశాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు . శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన మన్నె కృష్ణారెడ్డి అనే 27 సంవత్సరాల యువకుడి వ్యవసాయ పొలం వద్ద మైనర్ బాలిక కూలీగా పని చేస్తుంది. ఎప్పటినుండో ఆ బాలికపై కన్నేసిన కామాంధుడు గత కొన్ని నెలలుగా బెదిరించి ఆ బాలికపై అత్యాచారానికి పాల్పడుతున్నాడు. దీనితో ఆ బాలిక గర్భవతి కావడంతో పొరుగున ఉన్న కొత్తూరు మండలంలో ని ప్రైవేట్ ఆసుపత్రిలో గుట్టు చప్పుడు కాకుండా గర్భస్రావం చేయించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు శంషాబాద్ పోలీస్ లను ఆశ్రయించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు నిందితుడు కృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా యువమోర్చా కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు అవినాష్ పటేల్ జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**కూకట్‌పల్లి, ఆగస్టు 14 (నమస్తే ఉదయం):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ యువమోర్చా, బీజేవైఎం అధ్యక్షుడు మైథం అవినాష్ పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మైథం అవినాష్ పటేల్ జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని వారి



నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అవినాష్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి, బీజేవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయి కుమార్, శంకర్ రెడ్డి, దుర్గా ప్రసాద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.




చార్మినార్ వద్ద
అతిపెద్ద త్రివర్ణ పతాకం ర్యాలీ

## పాతబస్తీలో భారీ జాతీయ జెండా ప్రదర్శన ర్యాలీ

**చార్మినార్, ఆగస్టు 14(నమస్తే ఉదయం):** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహ్మద్ కాప్ మార్ట్ ఆధ్వర్యంలో పాత బస్తీలో జాతీయ జెండా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.మదీనా నుంచి చార్మినార్ వరకు ర్యాలీ కొనసాగింది.

## బండి రమేశ్ నీ గత చరిత్ర మరిచావా..?

### శేరిలింగంపల్లి రాజకీయాల్లో కంపులేపి... కూకట్‌పల్లిలో వాలిన నీవా నీతులు చెప్పేది...

### అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో రాజకీయాలు ఎల్లప్పుడూ చెల్లవని గుర్తుంచుకో..



**కూకట్‌పల్లి, ఆగస్టు 14 (నమస్తే ఉదయం):** పేదలను, కార్మికులను, అమాయక ప్రజలను వంచిచి వారి స్థలాల్లో అపార్టుమెంట్లు, కమర్షియల్ కాంప్లెక్సను నిర్మించి అందిన కాడికి దండుకొని అరొకర నిర్మాణాలు చేపట్టి అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ టికెట్ కొనుక్కొని ఓటమిపాలైన బండి రమేశ్ నీవా నీతులు చెప్పేది అని కెపిహెచ్బి, బాలాజీనగర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వజమెత్తారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ ఎంప్లాయిస్ ను నిట్ట నిలువునా మోసం చేసిన నీవు కూకట్ పల్లి కి వచ్చి నీతులు చెపితే నమ్మేవారు ఎవరూ లేరని గుర్తుంచుకో.. చెప్పుడు మాటలు విని తప్పుడు కూతలు కూస్తూ రోజుకో మీడియా ప్రకటన ఇస్తుంటే చూసేవారికి మీపైన జాలివేస్తుందనే విషయం తెలుసుకో బండి రమేశ్. నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రక్కన పెట్టి కూకట్ పల్లి పారాషూట్ నాయకులను, వసూలు రాజాలను వెంటవేసుకొని రోజువారి చిరు వ్యాపారం చేసుకుంటున్న పేదల దుకాణాలకు వెళ్ళి వారికి ఎంత ఇస్తున్నారు, వీరికి ఎంత ఇస్తున్నారు.

మరి నాకు ఎంత ఇస్తావు అని అడుకుంటున్న నీవా నీతులు చెప్పేది. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలను మాయ మాటలతో వెంట తిప్పుకుంటూ వారంతా నీ వెంటే ఉన్నరంటూ అదిష్టానం దృష్టికివెళ్లి నామినేటేడ్ పోస్టును కొట్టిద్దామనుకుంటున్నావా?.. అది నీ ఇష్టం.. నీ పార్టీ ఇష్టం. కానీ నీకు రోజు ప్రచారం కోసం కూకట్ పల్లి పేదలను, రోజు కూలీలను, చిరు వ్యాపారులను అడ్డాగా చేసుకొని లేనిపోని ఆరోపణలు చేస్తూ వారి జీవితాలను రోడ్డుపాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నావు. మీకు వారే తగిన రీతిలో బుద్ధిచెప్పడం ఖాయం.

కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనిలో రైతుబజార్, రెవెన్యూ కార్యాలయం వద్ద, తెలుగు దేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ, బి.ఆర్.ఎస్.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా గత 30ఏండ్ల కాలంలో రోడ్డు పక్కన రోజువారీ పూలు, పండ్లు వ్యాపారాలు సంతోషంగా చేసుకొనే వారు. కాని నీవు 6నెలలు క్రితం పారాషూట్ నాయకునిగా కె.పి.హెచ్.బి. కాలనీకి ఎప్పుడు అయితే వచ్చేవో పేదలు, చిరు వ్యాపారులు నిత్యం భయభ్రాంతులకు గురౌతున్నారు. అక్రమ సొమ్ములకు, అక్రమ లేఔట్లకు అలవాటు పడ్డ నీవు వసూల రాజాలను వెంట పెట్టుకొని రైతు బజారు దగ్గర ఉన్న చిరు వ్యాపారులను రెండు లక్షలు ఇమ్మని అడిగావు. వారు మేము ఇవ్వలేము పేదలము అని చెప్పారు. వారిని వెంటనే జిహెచ్ఎంసి అధికారులను, పోలీస్ అధికారులను పెట్టి అక్కడి నుండి తీసి వేసిన విషయం కెపిహెచ్బి ప్రజలందరికి తెలుసు అని, కాని అందుకు పేదవారి ఉసురు తగలక మానదు. ప్రతిరోజు రోజువారి వ్యాపారం చేసుకుంటున్న షాపుల వద్దకు వెళ్ళి వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి వ్యాపారాలను అక్రమం అంటూ బెదిరింపులకు గురిచేసి మరుసటి రోజు పిలిపించుకొని బేరం మాట్లాడు కుంటున్న విషయం హౌసింగ్ బోర్డు లోని ప్రజానానీకానికి ఇది జగమెరిగిన సత్యం. నిత్యం నీతులు చెపుతూ మీడియాలో బడాయికి పోతున్నబండి రమేశ్ నీ గత చరిత్రను ఓసారి తిరిగి చూసుకో. శేరిలింగంపల్లి ప్రజలు తరిమేస్తే అక్రమంగా సంపాదించిన డబ్బుతో కూకట్ పల్లి లో వాలిన విషయం గుర్తుతెచ్చుకో. కూకట్ పల్లి లో 30ఏళ్ల కు పైగా స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తూ ప్రజా సమస్యలనుపరిష్కరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మా ఎమ్మెల్యేపై, మా బి. ఆర్.ఎస్. నాయకులపై మీరు ప్రతిరోజు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న విషయం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నివాసం ఉండే వారికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ లు కూకట్ పల్లి నియోజకవర్గం పేరుతో నీ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేసిన విషయం తెలుసుకున్న అక్కడి కాంగ్రెస్ నాయకులు మీపై సీఎం క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకో.. ప్రచారం కోసం అడ్డదారులు తొక్కితే నిజం ఎప్పటికైనా బయటపడు తుందన్న నిజం గుర్తించుకో, శేరిలింగంపల్లి నుంచి దిగుమతి అయిన నిన్ను కూకట్ పల్లి రాజకీయాల నుంచి నీ పార్టీకి చెందిన వారే తిరిగి ఎగుమతి చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయనే విషయం తెలుసుకుంటే నీకే మంచిది.

ప్రభుత్వం ద్వారా చేపల మార్కెట్లో షాపు లకు రెండు సార్లు టెండర్లు పిలిస్తే ఎవరూ స్పందించకపోతే రెండోసారి కొంత మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు షాపులను దక్కించుకున్నారు. అది కూడా నెలవారీగా షాపు అద్దెలను ప్రభుత్వానికి చెల్లించాలి. కొందరు షాపులనుస్వయంగా నిర్వహించుకుంటే మరికొందరు అద్దెలకు ఇచ్చుకున్నారు. ఇది రెండు తెలుగు రాష్ట్రాల్లో లేదా దేశంలోమొత్తంలో జరిగే ప్రక్రియనే. ఇందులో ఏదోజరిగిపోయినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాత్రలు, జాతరలు చేస్తుంటే చూసేవారు నవ్వుకుంటున్నారు.

ఈ రోజుల్లో కూకట్‌పల్లితో పాటు నగరంలో ఎక్కడపడితే అక్కడ రోడ్ల పక్కనే చేపలు విక్రయిస్తున్నారు. ప్రత్యేకంగా ఫిష్ మార్కెట్లో షాపులు తీసుకునేందుకు ఎవరూ లేకపోతేనే స్థానికంగా ఉన్నవారిలో కొందరు తీసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మీదే ఉందికదా షాపులను టెండర్లను రద్దు చేసుకొని మీ వాళ్లకో లేక నీవో తీసుకొని నడువుకో నిన్ను వద్దు అనే వారు, దానికి ఈ బజారాన పడి చిరు వ్యాపారులను, బడుగు బలహీన వారిని ఎందుకు భయభ్రులకు గురి చేస్తున్నావు. ఇకనైనా పేదలు, చిరు వ్యాపారులు లక్ష్యంగా చేసుకొని సాగిస్తున్న నీ రాజకీయ డ్రామాకు తెరదించు. లేదంటే పేదలు చిరు వ్యాపారుల ఆగ్రహానికి గురికాకతప్పదనే విషయం తెలుసుకో బండి రమేశ్. ఈ కార్యక్రమంలో బి.ఆర్. ఎన్ నాయకులు కె. పవన్ కుమార్, వెల్ది వెంకటేష్ చౌదరి, మల్లవరపు శరత్ కుమార్, మండవ రాధే శ్యాం, పాలడగు నాగేశ్వర్ రావు, దోనిపూడి సత్యప్రకాష్, అనిల్ నిమ్ కర్, బి.లక్ష్మణ్, పాతూరి గోపి, జన్ను సాయి శ్రీనివాస్, గొర్తి రాజేష్ రాయ్, ఈ. సర్వేశ్వర్ రావు (నాని), బోగాది దినేష్ నాయుడు, రావెల్, మోజేష్, రవీందర్ రెడ్డి, పత్తి పృధ్వి రాజ్, బత్తుల రమేష్, ఉన్నం శ్రీనివాస్, బి.సురేష్ కుమార్, దేవరాజ్, తదితరులు పాల్గోన్నారు.

## మానవ మనుగడ కోసం..

### నేల, నీరు, వాతావరణం, ఆహారం,

### రైతులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది

**రాజేంద్రనగర్, ఆగస్టు14(నమస్తే ఉదయం):** మానవ మనుగడకు ఆహారం , నీరు, నేల వాతావరణం, రైతు అనేవి ప్రధాన అంశాలని, వాటిని కాపాడుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని వ్యాపారవేత్త , వెంచర్ క్యాపిటలిస్ట్ అభి ముఖర్జీ అభిప్రాయపడ్డారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) ఇంక్యుబేషన్ సెంటర్ ఏ ఐ డియా, బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెంట్ కౌన్సిల్ (బిరాక్) ల ఆధ్వర్యంలో బుధవారం గ్లోబల్ బయో ఇండియా అనే సదస్సును రాజేందర్ నగర్ లో నిర్వహించారు . ఈ సందర్భంగా ట్రాన్స్ఫార్మింగ్ లైవ్స్ బయోసైన్సెస్ టు బయో ఎకనామి అనే అంశంపై అభి ముఖర్జీ ప్రసంగించారు. వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న, విద్యనభ్యసిస్తున్న, శాస్త్రవేత్తలుగా ఉన్న, యువ నిపుణులు కొత్త కొత్త సంస్కరణలు, ఆవిష్కరణలు చేపట్టాలన్నారు . స్టార్టప్ ల ద్వారా అనేక నూతన పరిశోధనలు కనుగొనువచ్చని తన అనుభవాలను వెల్లడించారు. భూ సారాన్ని కాపాడుకోవాలని సూచించారు. 2060 నాటికి 24 బిలియన్ టన్నుల భూమి వ్యవసాయానికి పనికి రాకుండా పోతుందన్నారు.

అలా కాకుండా మనం నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో భూమికి కావాల్సిన మోతాదులో మాత్రమే ఎరువులను వేస్తూ పంట పండించాల్సిన అవసరం




సదస్సులో మాట్లాడుతున్న అభి ముఖర్జీ

ఉందన్నారు . తరచూ భూసార పరీక్షలు చేసి ఏ మేరకు ఎరువులు వాడాలో తెలుసుకొని ముందుకు సాగడం మంచిదన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీని ఉపయోగించి భూమి సామర్థ్యం ఎలా ఉంది అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ప్రపంచంలో నేడు 735 బిల్ మిలియన్ ప్రజలకు ఆహార భద్రత లేదన్నారు ఆహార భద్రతను సాధించడానికి నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు కార్యక్రమంలో నేషనల్ బయో ఫార్మ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చైతన్య మగర్, ఐ ఐ ఆర్ ఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సత్యేంద్ర కుమార్ , డాక్టర్ శైలేష్ కుమార్, నార్మ్ ఏ ఐడియా ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ సెంథిల్ వినాయగమ్ లు పాల్గొన్నారు.




రాజేంద్రనగర్‌కు చెందిన డాక్టర్ బి.నిర్మలకు ఫెలో సర్టిఫికెట్ అందచేస్తున్న తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ శాస్త్రవేత్తలు

## తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోకు ఎంపికైన డాక్టర్ బి.నిర్మల

**రాజేంద్రనగర్, ఆగస్టు14(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్‌లో చదువుకొని, వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసి, అగ్రికల్చరల్ ఎకనామిక్స్ లో ప్రావీణ్యత సాధించి, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ లో ఉద్యోగం చేస్తూ , వ్యవసాయ రంగాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న డాక్టర్ బి నిర్మల తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలో కు ఎంపికయింది. మంగళవారం ఉప్పల్ లోని నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో జరిగిన సదస్సులో శాస్త్ర సాకేతిక రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు శాస్త్రవేత్తలు, మేధావులు, నిపుణులకు ఫెల్లో , అసోసియేట్ ఫెలో, యంగ్ సైంటిస్ట్ అవార్డులను బహుకరించారు.

### వ్యవసాయ రంగంలో ఫెలోకు ఎంపికైన డాక్టర్ బి నిర్మల

రాజేంద్రనగర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్)లో ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా పని చేస్తున్న డాక్టర్ బి నిర్మల 14 రీసెర్చ్ ప్రాజెక్టులను నిర్వహించారు. 75 రీసెర్చ్ పేపర్స్‌తో పాటు 23 టెక్నికల్ రివ్యూ ఆర్టికల్స్ రాశారు. 14 పుస్తకాలు, 33 బుక్ చాప్టర్స్, 7 టెక్నికల్ బులెటెన్స్, 22 ట్రైనింగ్ మాన్యువల్స్ ప్రచురించారు. వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన 12 మంది పీ హెచ్ డీ విద్యార్థులకు గైడ్ గా వ్యవహరించారు. డాక్టర్ బి. నిర్మల ఇప్పటి వరకు పలు అవార్డులు తీసుకున్నారు. అగ్రికల్చరల్ ఎకనామిక్స్ రీసెర్చ్ అసోసియేషన్ డాక్టర్ ఆర్ టి దోషి అవార్డును నిర్మలకు అందజేశారు. అగ్రికల్చరల్ ఎకనామిక్స్ లో డాక్టర్ బి నిర్మల మంచి నిపుణురాలు. సొసైటీ ఆఫ్ ఎక్స్ టెన్షన్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ ఆమెకు యంగ్ సైంటిస్ట్ అవార్డును అందజేశారు. ఇలా అవార్డులు అందుకున్న డాక్టర్ బి నిర్మల సేవలను గుర్తించిన తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 2022 సంవత్సరానికి గాను ఆమెకు ఫెలో అవార్డును అందజేసి అభినందించారు.

## శ్రీరక్ష హాస్పిటల్ రిహబిలిటేషన్, వెల్నెస్ సెంటర్ (రిహబ్ బుద్ధ)ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం జిల్లాప్రతినిధి, ఆగష్టు 14(నమస్తే ఉదయం):**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మొదటి సారిగా అతిపెద్ద రిహాబిలిటేషన్, వెల్నెస్ సెంటర్( రెహబ్ బుద్ధ )ను వ్యవసాయ , మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... హైదరాబాదులో మాత్రమే లభ్యం అయ్యే అరుదైన వైద్య సేవలను ఖమ్మం జిల్లా ప్రజలకు అందిస్తున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు



శ్రీరక్ష హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లో ఈ రకమైన వైద్య సేవలు కావలసిన వాళ్లు చాలామంది ఉన్నారని, అలాంటివారు ఇప్పుడు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా మన ఖమ్మం లోనే ఆహ్లాదకరమైన ఇంటి వాతావరణం లోనే అరుదైన వైద్య సేవలు పొందవచ్చు అని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఈ (రిహాబ్ బుద్ధ) లో ఫిజియోథెరపీ, హాస్పిస్,పెయిన్ మేనేజ్మెంట్, న్యూట్రిషన్, వెల్నెస్ , మరియు శ్వాసకోశ ,లివర్,కిడ్నీ,గుండె, క్యాన్సర్ ,తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటువంటి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించబడతాయి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి , ఐఎంఏ ప్రెసిడెంట్ కంభంపాటి నారాయణరావు , బొల్లికొండ శ్రీనివాసరావు , ప్రముఖ న్యాయవాది బిచ్చల తిరుమల్ రావు , మోత్కూరి నారాయణరావు , వైద్యులు వై రవీంద్రనాథ్ , బోడెపుడి అజయ్, కిషోర్ బాబు, కూరపాటి ప్రదీప్, పెద్దిరెడ్డి సుధీంద్ర రెడ్డి, శ్రీ రక్షా హాస్పిటల్ వైద్యులు,సతీష్ నారాయణ చౌదరి,షేక్ ఏడుకొండలు, మానస, గార్లపాటి వెంకటేష్,బి తేజ్ కుమార్, విమల అంబటి, కాశీ విశ్వనాథ్, సత్యజిత్ తదితరులు పాల్గొన్నారు.



స్త్రీ నిధి 11వ సర్వసభ్య సమావేశాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క



మహిళా సంఘాల సభ్యులతో మంత్రి సీతక్క

## మహిళల ఆర్థిక అభివృద్ధి - సామాజిక భద్రతకు అధిక ప్రాధాన్యం : మంత్రి సీతక్క

**రాజేంద్రనగర్, ఆగస్టు14(నమస్తే ఉదయం):**

మహిళల ఆర్థిక అభివృద్ధికి, సామాజిక భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో బుధవారం స్త్రీ నిధి 11వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన మహిళా సంఘాల సభ్యులతో మంత్రి సీతక్క మాట్లాడుతూ, మైక్రో ఫైనాన్స్ ర్ల బాధ నుంచి ప్రజలను కాపాడాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సంఘమే శ్రీనిధి సంఘం అని గుర్తు చేశారు . నేడు రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల మంది మహిళలు శ్రీనిధి బ్యాంకులో సభ్యులుగా ఉండడం సంతోషమైన విషయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ప్రగతికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు . పేదరిక నిర్మూలన జరగాలంటే మహిళల ఆర్థిక ప్రగతి మెరుగుపడాలన్నారు . అందుకే ప్రభుత్వం మహిళా సంఘాల పురోగతిపై ఎక్కువ దృష్టి సారించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. దానిపై కూడా కొందరు సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మహిళ ల కోసం శిల్పారామం లో మార్కెటింగ్ వ్యవస్థ, సచివాలయంలో మహిళా క్యాంటీన్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . పాఠశాలలో అమ్మ ఆదర్శ సంఘాల పేరుతో మహిళా సంఘాలకు చేయూతనిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతి రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి డిఎస్ లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య లు మాట్లాడుతూ, మహిళలు సంఘటితంగా తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి ముందుకు సాగాలన్నారు. అధిక వడ్డీలకు రుణాలు తీసుకోకుండా మహిళా సంఘాల ద్వారా తమ ఆకాంక్షలను నెరవేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి అధ్యక్షురాలు జి. ఇందిర, కోశాధికారి పల్లేటి సరస్వతి, మేనేజింగ్ డైరెక్టర్ జి విద్యాసాగర్ రెడ్డి , అధికారులు జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.






సెర్ప్ సీఈవో దివ్యతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క, మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి సీతక్క

## నగరంలో నేరాలపై ఉక్కుపాదం

### డ్రగ్స్ నివారణకు ప్రత్యేక దృష్టి
### డ్రగ్స్, చైన్ స్నాచింగ్, సెల్ ఫోన్ చోరీలపై నజర్
### పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్ట్14(నమస్తే ఉదయం):**

ంనగరంలో నేరాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డ్రగ్స్, చైన్ స్నాచింగ్, సెల్ ఫోన్ చోరీలు, దొంగతనాలు సహా పలు నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉంటూ నిఘా పెట్టామని అన్నారు. డ్రగ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. తాజాగా రాజేంద్రనగర్‌లో ముగ్గురు డ్రగ్స్ సరఫరాదారులను అరెస్టు చేసినట్లు సీపీ తెలిపారు. నిందితుల నుంచి పలు రకాల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి పలు నేరాలకు సంబంధించిన వివరాలను సీపీ శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..'రాజేంద్రనగర్‌లో నివాసం ఉంటున్న డ్రగ్ పెడ్లర్ అనాస్ ఖాన్‌పై కొన్ని రోజులుగా నిఘా పెట్టాం. అనాజ్ ఖాన్, నైజీరియాకు చెందిన వ్యక్తి, మరో నిందితుడు రాజేంద్రనగర్ ప్రాంతంలో తరచూ ఒక చోట కలుస్తున్నారే సమాచారం అందింది. ఈ మేరకు నార్కోటిక్ బ్యూరో బృందం, బంజారాహిల్స్ పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 1.10కోట్ల విలువైన ఆరు రకాల డ్రగ్స్ సీజ్ చేశాం. వారి నుంచి కొకైన్ 36గ్రాములు, ఓఆఓం 140గ్రాములు, ఎక్స్‌టీసీ మాత్రలు 9, ఒ÷ూఆ బ్లాట్‌లు 6, చరస్ 32గ్రాములు, మియావ్-మియావ్ 41గ్రాములు, అలాగే కారు, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నాం' అని వెల్లడించారు.



అరెస్టయిన నిందితుల్లో నైజీరియాకు చెందిన ఓఫోజర్ సండే ఎజిక్, డెలివరీ బాయ్ సైఫ్, డ్రగ్ పెడ్లర్ అనాజ్ ఖాన్ ఉన్నారు. అయితే నైజీరియాకు చెందిన వ్యక్తి కెమికల్ ఇంజినీరింగ్‌లో డిఎలొమా చేశాడు. 2016లో స్పోర్ట్స్ వీసాపై భారత్‌కు వచ్చి ఇక్కడే ఉండిపోయాడు. ఇతను మె?దట్లో న్యూ ఢిల్లీలోని ఆల్ స్టార్స్ ఆఫ్రికన్ స్పోర్ట్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అనంతరం 2018వ సంవత్సరంలో బెంగళూరుకు మారాడు. ఫుట్‌బాల్ మ్యాచ్‌ల ద్వారా ఆదాయం లేకపోవడంతో డ్రగ్స్ సప్లయర్‌గా మారాడు. బెంగళూరులో తక్కువ ధరకు నైజీరియన్ల నుంచి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో రెట్టింపు ధరకు అమ్మే వాడు. మరో నిందితుడు అనాస్ ఖాన్ మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తి. ఇతను డ్రగ్స్‌కు బానిస అయ్యాడు. 2022వ సంవత్సరంలో నగరానికి వచ్చాడు. నైజీరియా వ్యక్తి వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నాడు. డెలివరీ బాయ్ సైఫ్ ఖాన్ తన సోదరుడు కావడంతో అతని సహాయంతో వాటిని నిర్ణీత లోకేషన్‌కు సరఫరా చేయిస్తున్నాడు. ముగ్గురు నిందితులను పట్టుకున్న పోలీసు బృందానికి రూ. 3లక్షల రివార్డు ప్రకటించినట్లు సీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నగరంలో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్న సీపీ తెలిపారు. చోరీ చేసిన సెల్ ఫోన్లను కొనుగోలు చేస్తున్న వారిని గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. 25మందికి పైగా ప్రధాన నిందితులను గుర్తించి అరెస్టు చేసినట్లు వెల్లడించారు. సెల్ ఫోన్ల చోరీ సమయంలో నిందితులు ప్రాణాలు కూడా తీస్తున్నారని పేర్కొన్నారు. వరస చోరీల నేపథ్యంలో డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నట్లు సీపీ చెప్పుకొచ్చారు. గతంలో పోల్చుకుంటే దొంగతనాల సంఖ్య తగ్గినట్లు ఆయన చెప్పుకొచ్చారు. వరస డెకాయ్ ఆపరేషన్ల ద్వారా 27మంది చైన్ స్నాచర్లను పట్టుకున్నట్లు సీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చైన్ స్నాచింగ్, మొబైల్ ఫోన్ స్నాచింగ్ కేసుల్లో చాలా వరకు రిసీవర్స్ ఆట కట్టించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మధ్య కాలంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో స్నాచింగ్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు గుర్తించామని అన్నారు. అయితే తాజాగా వీటిపై కఠిన చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ కేసులపై చేపట్టిన ఆపరేషన్‌లో రెండు ఓపెన్ ÷ర్ చేసిన ఘటనలు కూడా ఉన్నాయని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం స్నాచింగ్ కేసులు పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు చెప్పుకొచ్చారు. ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్య్ర దినోత్సవానికి గోల్కొండ కోటలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు సీపీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.



సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలతో కలిసి విమానాశ్రయం నుండి బయటకు వస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## సీఎం రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, ఆగస్టు 14(నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై పెట్టుబడుల సాధన పూర్తి చేసుకొని అమెరికా పర్యటన ముగించుకొని బుధవారం రాష్ట్రానికి విచ్చేసిన మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులకుకి శంషాబాద్ రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టులో నియోజకవర్గ నాయకులు, శ్రేణులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘన స్వాగతం పలికారు.

## 30వేల కోట్ల రైల్వే కాంట్రాక్ట్ వెనక్కి

### వందే భారత్ తయారీ సంస్థతో కాంట్రాక్ట్ రద్దు

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(నమస్తే ఉదయం):** వందేభారత్ రైళ్లను తయారు చేసేందుకు నిర్ణయించిన రూ. 30 వేల కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తూ భారతీయ రైల్వే సంచలన నిర్ణయం తీసుకుంది. సెమి-హై-స్పీడ్ రైల్వే సర్వీస్ అయిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తయారీ, నిర్వహణ కోసం ఈ టెండర్‌ను పిలిచారు. ఇందుకోసం అల్‌స్టోమ్ ఇండియా 100 వందే భారత్ రైళ్ల టెండర్‌ను చేజిక్కించుకునేందుకు ముందుకు వచ్చింది. అయితే ఆ కాంట్రాక్ట్‌ని రద్దు చేసినట్టు ఆల్‌స్టోమ్ ఇండియా కూడా ధృవీకరించింది. భారతీయ రైల్వే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ.. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా తమని సంప్రదించవచ్చని తెలిపింది. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్‌గా నిలిచింది. రైల్వే శాఖ టెండర్ కమిటీ, అల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలు తయారీ రేటుపై ఒప్పందంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఆల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలుకు రూ. 150.9 కోట్ల బిడ్డింగ్ ధర వేయగా.. ఆ మొత్తం ఎక్కువగా ఉందని భారతీయ రైల్వే గుర్తించింది. అందుకే బిడ్డింగ్ రేటును రూ. 140 కోట్లకు తగ్గించాలని ఆల్‌స్టోమ్ ఇండియాను అధికారులు కోరారు. కానీ.. ఆల్‌స్టోమ్ ఇండియా రూ. 140 కోట్లకు తగ్గడానికి నిరాకరించింది. చివరగా రూ. 145 కోట్ల చొప్పున ఒప్పందం కుదుర్చుకోవాలని కంపెనీ భావించింది. రూ. 30 వేల కోట్ల టెండర్‌కు బిడ్లు వేయడానికి వచ్చిన కంపెనీల్లో ఆల్‌స్టోమ్ ఇండియా బిడ్ అత్యల్పం కావడం గమనార్హం. మొత్తం 100 రైళ్ల తయారీకి ఈ టెండర్ జరిగింది. ఇతర బిడ్డర్ స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ. 170 కోట్ల అత్యధిక బిడ్ వేశాయి. గతంలో 120 రైళ్లకు చేసుకున్న కాంట్రాక్ట్‌లో 200 వందే భారత్ రైళ్లకుగాను ఒక్కో ట్రైన్‌కు రూ. 120 కోట్లకే బిడ్లు పూర్తయ్యాయి. అయితే కంపెనీలు తాజాగా బిడ్ ధరలు ఎక్కువగా కోట్ చేస్తుండటంతో రైల్వే శాఖ మరికొన్ని కంపెనీలకు ఆహ్వానం పలకనుంది. ఎక్కువ కంపెనీలను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని రైల్వే శాఖ తెలిపింది. కాగా.. రైలు సెట్‌లను డెలివరీ చేసిన తర్వాత వాటిని తయారు చేసిన కంపెనీకి భారతీయ రైల్వే శాఖ తొలి విడతగా రూ. 13 వేల కోట్లు చెల్లిస్తుంది. మిగిలిన రూ. 17 వేల కోట్లు కంపెనీకి 35 ఏళ్లపాటు నిర్వహణ కోసం చెల్లించాలి. దేశంలో మొట్టమొదటి స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలే ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్. దీన్ని ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన బలోపేతం అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' విజయ గాథకు అద్భుతమైన ఉదాహరణగా.. భారతీయ రైల్వేలు 2019లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించాయి. మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును న్యూఢిల్లీ-కాన్పూర్-అలహాబాద్-వారణాసి మార్గంలో ఫిబ్రవరి 15, 2019న నడిపారు.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733